# పాఠ్యాంశాల రచయితలు

**ఆచార్య పమ్మి పవన్ కుమార్**
ఆచార్యులు, తెలుగు శాఖ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**ఆచార్య సాగి కమలాకర శర్మ**
అధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**డా. బి. జయరాములు**
ప్రధానాచార్యులు (విశ్రాంత), అభ్యుదయ ఓరియంటల్ కళాశాల, హైదరాబాద్.

**డా. దత్తయ్య అట్టెం**
సహాయాచార్యులు, తెలుగుశాఖ, ఎస్.వి.కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ.

**డా. టి. సతీశ్**
సహాయాచార్యులు, తెలుగుశాఖ, ఎస్.వి.కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ.

**డా. యల్లంభట్ల నాగయ్య**
ప్రధానాచార్యులు (విశ్రాంత), శ్రీవిశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ మరియు పి.జి.కళాశాల. వరంగల్.

**ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి**
ఆచార్యులు (విశ్రాంత), తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**డా. గండ్ర లక్ష్మణ రావు**
అసోసియేట్ ప్రొఫెసర్ (విశ్రాంత), ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కరీంనగర్.

**ఆచార్య వై. రెడ్డి శ్యామల**
ఆచార్యులు, నిఘంటు నిర్మాణ శాఖ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,హైదరాబాద్.

**డా. దహగాం సాంబమూర్తి**
ప్రధానాచార్యులు (విశ్రాంత), ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాల, వరంగల్.

# సుశీలోపాఖ్యానం - పాఠ్యభాగ సారాంశం

**ఉద్దేశ్యం :** పాండురంగమాహాత్మ్యం విరూరి వేదాద్రిమంత్రికి అంకితం. వేదాద్రి కోరికపై రామలింగడు రాసిన కావ్యమిది. పాండురంగ క్షేత్రానికి పౌండరీకం అనే పేరుకూడా ఉంది. పుండరీకుడు పేరుమీదుగా ఆ స్థలానికి ఈ పేరు వచ్చింది. భక్తునిపేరుతో ప్రసిద్ధిచెందిన క్షేత్రం. ఈ కావ్యానికి పౌండరీక మాహాత్మ్యం అనే పేరున్నా పాండురంగమాహాత్మ్యం అనే పేరే ఎక్కువగా ప్రచారంలో ఉంది. మనుషులేకాక పశుపక్ష్యాదులుకూడా మోక్షం పొందడం ఈ క్షేత్రమాహాత్మ్యంలోని విశేషం.

**ప్రస్తావన :** విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయల ఆస్థానకవి తెనాలి రామకృష్ణుడు. ఇతడు 16వ శతాబ్దానికి చెందినవాడు. ఈ పాఠం అష్టదిగ్గజకవుల్లో జాజ్జ్వల్యమానంగా వెలిగిపోయే కవిదిగ్గజం తెనాలి రామకృష్ణుడు రాసిన పాండురంగమాహాత్మ్యం నాల్గవ ఆశ్వాసం (144-216) లోనిది. క్షేత్రం, దైవం, తీర్థం - మూడింటికీ సమప్రాధాన్యంగల ప్రదేశం ఏదనే ప్రశ్నకు సమాధానమే పాండురంగమాహాత్మ్యం అనే కావ్యం. ఆ కావ్యకథల్లో ఒక కథే సుశీలకథ.

**పాఠ్యభాగ నేపథ్యం :** పాండురంగమాహాత్మ్యం ఐదు ఆశ్వాసాల కావ్యం. ఇందులో 1302 పద్యగద్యాలున్నాయి. ఈ కావ్యం సదాశివరాయల మండలేశ్వరునిగా ఉన్న పొత్తపినాడులోని సంగరాజు దగ్గర వ్రాయసం ఉద్యోగిగా పనిచేస్తున్న విరూరి వేదాద్రికి అంకితం. పాండురంగమాహాత్మ్యం క్షేత్రమాహాత్మ్య కావ్యం. రామకృష్ణుడు మహారాష్ట్రలోని పండరీపురంలో వెలసిన పాండురంగ విఠలుడి కేంద్రంగా ఈ కావ్యం రాశాడు. ఈ కావ్యకథను సంస్కృతంలోని స్కాందపురాణం నుండి తీసుకున్నాడని (పాండు. 1.26) ఉన్నా, అందులో ఈ కావ్యకథలు లేవని, వివిధ పురాణాలనుండి కథలని తీసుకుని ఈ స్థలపురాణ కావ్యాన్ని రాశాడని ఆరుద్ర తేల్చాడు. పుండరీకక్షేత్రంలో నెలకొన్న పాండురంగనికథని ఈశ్వరుడు పార్వతి, కుమారస్వామి, ఋషులకూ చెప్పడం, మిగిలిన కథల్ని నారదుడికి చెప్పడం ఈ కావ్య ఇతివృత్తం. ఈ కావ్యంలో ప్రధానంగా తొమ్మిదికథలు ఉన్నాయి. అవి:

1. పుండరీకునికథ
2. నిగమశర్మోపాఖ్యానం
3. కృష్ణావతారచరిత్ర
4. రాధాదేవి చరిత్ర
5. కాకి, హంస, పాము, చిలుక, తేనెటీగ మోక్షం పొందినకథ
6. సుశీలోపాఖ్యానం
7. ధర్మరాజు సోదరసమేతంగా చేసిన పాండురంగ క్షేత్రదర్శనం